మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శనివారం 12 అక్టోబరు 2024 పేజీలు 8

# విద్యతోనే ప్రపంచాన్ని మార్చగలం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సైతం ప్రజల కోసం పని చేస్తున్నారు
- తెలంగాణ రాష్ట్ర ఆర్అండ్‌బి శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- బాలానగర్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ శంకుస్థాపన
- కెసిఆర్ చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నామంటూ ఎద్దేవా...?



**బాలానగర్ మేజర్‌న్యూస్:** ప్రపంచాన్ని మార్చే శక్తి కేవలం విద్యాకు మాత్రమే ఉంటుందని అలాంటి విద్యా ప్రాముఖ్యతను తెలిసిన కాంగ్రెస్ సర్కార్ తెలంగాణ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ఆర్అండ్‌బి శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఈమెరకు మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండలం పెద్దయ్యపల్లి గ్రామ శివారులో సుమారు 18 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల శంకుస్థాపన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో ఎక్కడలేని విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగిందని, ఇది ఎంతో సంతోషకరమైన విషయం అని అన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో నాలుగో తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యాభ్యాసం కొనసాగుతుందని, ఒకే క్యాంపస్ లో ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు సపరేటుగా బిల్డింగ్ లు ఉంటాయని అన్నారు. పదేళ్ల పాటు విద్యార్థులకు అన్ని వసతులతో కల్పించడం జరిగిందని తెలిపారు. అన్ని వసతులు కల్పించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి అందరం కలిసి ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. మొత్తం 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలకు గాను 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, మరో లక్ష 30 వేల ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ను అసెంబ్లీలో ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు. మిగతా నిరుద్యోగులకు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు దేశిగా ముందుకెళ్తున్నామని తెలిపారు. ఈ స్కిల్ యూనివర్సిటీ చైర్మన్ మహేంద్ర అండ్ మహేంద్రని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం కోసం స్వచ్ఛందంగా 66% టాటా! కంపెనీ వాళ్లు వెచ్చిస్తున్నారని, మిగతా డబ్బును ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ సర్కార్ మిగతా 2లో



# సిద్ధిధాత్రి దేవిగా జోగులాంబ అమ్మవారు

- తొమ్మిది రోజులపాటు వివిధ రూపాలలో దర్శనం
- తెప్పోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్
- అమ్మ, స్వామివారిని దర్శించుకున్న కలెక్టర్ కుటుంబం





**ఆలంపూర్ మేజర్ న్యూస్:** అష్టాదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి అమ్మవారు నేడు 9వ రోజు సిద్ధి ధాత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు తెలంగాణ రాష్ట్రంలోని ఐదవ శక్తిపీఠంగా ఈ రాజులుతున్న జోగులాంబ అమ్మవారు అలంపూర్ పుణ్యక్షేత్రంలో తొమ్మిది రోజులు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిచ్చారు చివరి రోజు సిద్ధి ధాత్రి దేవిగా అమ్మవారు భక్తులకు దశమిచ్చి భక్తులతో పూజలు అందుకున్నారు. జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను వివిధ దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తమ మొక్కులను స్వామివారికి అమ్మవారికి సమర్పించుకున్నారు. జోగులాంబ దేవి అమ్మవారు భక్తులకు అనుకున్న కోరికలు నెరవేరుస్తారని నమ్మకంతో భక్తులు తమ మొక్కులను అమ్మవారి సమర్పించుకున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ కుటుంబ సమేతంగా స్వామివారి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. చివరి రోజు శనివారం తుంగభద్రా నదిలో తెప్రోత్సహం నిర్వహించాల్సి ఉండగా కలెక్టర్ స్వయానా శుక్రవారం రోజు తుంగభద్రా నదిలో ఆలయ ఈవో, అర్చకులతో నదిలో పర్యటించారు. శనివారం వేలాది మంది భక్తులు తుంగభద్రా నదిలో నిర్వహించే తెప్పోత్సవంలో అమ్మవారి స్వామివారి విగ్రహాలను తుంగభద్ర నదిలో ఊరేగింపుగా చేస్తారు. ముందుగా పుష్కర ఘాటు నందు ఆలయాచకులు తుంగభద్రమ్మకు నది హారతులను ఇస్తారు. అనంతరం అమ్మవారి స్వామివారి విగ్రహాలను హంస వాహన సేవలో నదిలో ఊరేగింపు చేస్తారు. భక్తులు ఈ హంస వాహన సేవలో అమ్మవారిని స్వామివారిని మిగతా 2లో

# ప్రతి ఇంట్లో బిజెపి సభ్యత్వం పొందాలి, పల్లెల్లో పాగా వేయాలి

- ఎంపి డికె అరుణ పిలుపు



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** దేశ అభివృద్ధి,దేశ రక్షణ కోసం, సనాతన ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఇంట్లో బిజెపి సభ్యత్వం పొందాలనీ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి పల్లెల్లో బిజెపి పాగా వేయాలని పాలమూరు ఎంపిడి కే.అరుణ పిలుపునిచ్చారు. శుక్రవారం నారాయణపేట మండలం శేర్నపల్లి గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పాలకులు, ప్రస్తుత పాలకులు రాష్ట్ర ప్రజలను మోసం చేశా రని అన్నారు. కాంగ్రెస్ పాలకు లు పేదలకు ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చి నేడు పేదల ఇళ్లను కులుస్తున్నారని విమర్శించారు. కానీ అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నది కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వమేనని అన్నారు. బిజెపిని ఆదరించి ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరూ సభ్యత్వము చేయాలని కోరారు. ప్రతి ఒక్క నాయకుడు రేపు జరగబోయే మిగతా 2లో

# రేవంత్ రెడ్డి విప్లవ నాయకుడు

- ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలుకు శంకుస్థాపన - ముమ్ముందు మరెన్నో అభివృద్ధి పనులు
- ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ధీమా



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ మండల పరిధిలోని తోడుకుర్తి గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి శుక్రవారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి పూజలు నిర్వహించి శంకుస్థాపన కార్యక్రమాన్ని చేశారు. సందర్భంగా ఎంపీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ 25 ఎకరాల్లో రూ.310 కోట్ల వ్యయంతో 2500 మంది విద్యార్థులు చదువుకునేలా ఈ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం జరుగుతుందని అన్నారు. నాలుగవ తరగతి మిగతా 2లో




## సిద్ధిధాత్రి దేవిగా జోగులాంబ అమ్మవారు

(మొదటి పేజీ తరువాయి)

నదిలో ఊరేగింపు సమయంలో తాము అనుకున్న కోరికలు నెరవేరాలని అమ్మవారిని భక్తులు కోరుకుంటారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు తుంగభద్ర నదిలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తారు. అంగరంగ వైభవంగా నిర్వహించే దేవి నవరాత్రి ఉత్సవాలలో చివరి రోజు శనివారం పెద్ద ఎత్తున తుంగభద్రా నదిలో నిర్వహించే హంస వాహన సేవను వీక్షించడానికి వివిధ దూర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు పాల్గొంటారు. ఆలయ పాలకమండలి ఆధ్వర్యంలో ఈ పర్యవేక్షణ నిర్వహించడం జరుగుతుంది.

## ప్రతి ఇంట్లో బిజెపి సభ్యత్వం పొందాలి

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక ఎలక్ష న్లలో పదవులు కావాలంటే ప్రతి ఒక్కరు 100 నుంచి 200 మధ్యలో ప్రతి ఒక్కరు సభ్యత్వం నమోదు చేయాలని అన్నారు. 8800002024 నెంబర్ కి మిస్ కాల్ ఇచ్చి సభ్యత్వము నమోదు చేసుకోవాలని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు అందరకీ ఉండాలి..!! శేర్లపల్లిలో బిజెపి సభ్యత్వం ప్రారంభించక ముందు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టించిన దుర్గా మాతకు డి కే అరుణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని సుఖ శాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్ర మంలో నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షులు పగుడాకుల శ్రీనివాసులు,సభ్యత్వకన్వీనర్ ,పార్లమెంట్ కన్వీనర్ నర్సన్ గౌడ్,జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్, నారా యణపేటమండల అధ్యక్షులు బైరంకొండసాయిబన్న.ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గణప,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సత్య రఘుపాల్, నారాయ ణపేట మండల నాయకులు రామకృష్ణ, ఎడీవెల్లి నారాయ ణరెడ్డి,సాయిలు గ్రామ నాయకులు ఆంజనేయులు, చెన్నప్ప,శ్రీను, వెంకటేష్ , తదితరులు పాల్గొన్నారు

## రేవంత్ రెడ్డి విప్లవ నాయకుడు

(మొదటి పేజీ తరువాయి)




నుండి 12వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం లో విద్యాబోధన ఉంటుందని నీ ఎంసెట్ ఎంసీఏ ఎంబీఏ బీబీఏ లాంటి కోచింగ్ లు కూడా ఇక్కడ అన్ని వర్గాల విద్యార్థులకు ఉచితంగా లభిస్తుందని అన్నారు. ఎంపీ డాక్టర్ మల్లురవి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మార్పు తొందరగా రాదని వస్తే ఎక్కువ కాలం నిలుస్తుందని డిక్టేటర్ షిప్ లో మాత్రం సరిత గతిన మార్పు వస్తుందని అది చాలాకాలం నిలువదిని అన్నారు రేవంత్ రెడ్డి ప్రచారం తక్కువ పని ఎక్కువ అంటూ ఒక విప్లవ నాయకుడని కొనియాడారు హైడ్రా మూసి ప్రక్షాళన లాంటి విషయాలలో టిఆర్ఎస్ నేతలు చిలువలు పలువలు మాట్లాడుతున్నారని మల్లు రవి విమర్శించారు. ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ లో త్వరలోనే మూడు సబ్ స్టేషన్లు ఏర్పాటు కాలు ఉన్నాయని మెడికల్ కాలేజీకి అనుబంధంగా హాస్పిటల్ నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన జరగనుంది అని అన్నారు ఉమ్మడి పాలమూరు జిల్లాలో నాగర్ కర్నూల్ జిల్లాను మొదటి స్థానంలో నిల్పేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు ఇప్పటివరకు కేవలం చిన్నచిన్న రోడ్లు ఇతర కార్యక్రమాలే చేస్తూ రావడం జరిగిందని ప్రస్తుతం దసరా పండగ రోజు శంకుస్థాపన చేసుకున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపనతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని అన్నారు. ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాల మంజూరులో ఎంపీ డాక్టర్ మల్లురవి కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ ఎం విష్ణువర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## అత్యంత భక్తి శ్రద్ధలతో చండీయాగం



**కృష్ణ మేజర్ న్యూస్ :** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని కున్సి గ్రామంలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారికి భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు ఆరాధన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా చేపట్టారు. మహేష్ స్వామి ,ఆలయ పూజారి శరణప్ప, వేద పండితుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛారణ మధ్య 21 మంది దంపతులు చేత శ్రీ దుర్గా దేవి అమ్మవారి పూజ, చండీయాగం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించి మొక్కులు చెల్లించి దర్శించుకున్నారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజలు మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు,భక్తులు పెద్ద సంఖ్యంలో తమ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# దమగ్నాపూర్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూలుకు శంకుస్థాపన : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి







**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించడమే లక్ష్యమని రాష్ట్ర రహదారుల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ధమగ్నాపూర్ గ్రామ సమీపంలో గల ఎర్రగట్టు వద్ద 20 ఎకరాలలో ప్రభుత్వ స్థలంలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు మంత్రి స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన విద్యను అందించేందుకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలో పేద విద్యార్థులకు ఎంతో దోహదపడుతుందన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల పేరిట విడివిడిగా గురుకుల పాఠశాల ఏర్పాటు చేసిందన్నారు. మా ప్రభుత్వం అన్ని వర్గాల విద్యార్థులను ఒకే చోట కలిసిమెలిసి చదువుకునేందుకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ప్రపంచాన్ని మార్చే శక్తి కేవలం విద్యాకు మాత్రమే ఉంటుందని అలాంటి విద్యా ప్రాముఖ్యతను తెలిసిన కాంగ్రెస్ సర్కార్ తెలంగాణ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని మంత్రి స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడలేని విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగిందని, ఇది ఎంతో సంతోషకరమైన విషయం అని అన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో నాలుగో తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యాభ్యాసం కొనసాగుతుందన్నారు. ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామమైన దమగ్నాపూర్ లో 20 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు చేస్తూ నిర్మాణానికి భూమి పూజ చేయడం శుభపరిణామం ని ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అన్ని వర్గాల సంక్షేమంకై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయ్ అదనపు కలెక్టర్ రెవెన్యూ మోహన్ రావు మాజీ ఎమ్మెల్యేలు స్వర్ణ సుధాకర్ రెడ్డి, సీతా దయాకర్ రెడ్డి, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మాన్ని రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుంది : అర్‌యస్‌యస్ దక్షిణ భారత విభాగ్ ప్రముఖ్ అమర లింగన్న



**మహబూబ్‌నగర్ టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మో రక్షతి రక్షితః ధర్మాన్ని మనం రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుంది అని అర్‌యస్‌యస్ దక్షిణ భారత విభాగ్ ప్రముఖ్ అమర లింగన్న అన్నారు. దసరా పండుగ సందర్భంగా ఆర్‌యస్‌యస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పథ సంచలన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వయం సేవకులు పట్టణంలోని ప్రధాన విధుల గుండా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బాలుర జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన సమావేశంలో అమర లింగన్న మాట్లాడుతూ ధర్మంమే గెలుస్తుంది. అనుకుంటే అదే నిజమైతే భారత దేశం పైన దండయాత్ర చేసిన అలజ్జెండర్ అనేక విజయాలు సాధించిండు. కాని ధర్మాత్ముడు ఔతాడ? ఛత్రపతి శివాజీ లాంటి వీరుడి సైతం ఓటమి కి మన సమాజం కారణం కదా? ధర్మం రక్షించ బడాలి అనుకుంటే.. ధర్మం తోపాటు శక్తి అవసరం. రాముడు ధర్మాత్ముడు...నిజమే కానీ ధర్మం నన్ను గెలిప్పుంది అనుకుంటే రావణాసురుడి లాంటి అహంకారానికి ఎదిరించి విజయం సాధించేవాడు. శక్తిని కల్గి ధర్మ బద్ధంగా యుద్ధం చేసి విజయం సాధించిన ఘనత రాముడి చరిత్ర అని తెలిపారు. హిందూ సమాజం కులాలుగా విడి పోయి ఉంటే చాలా ప్రమాదంలో ఉంది. ప్రస్తుతం హిందూ సమాజం సంఘటితం కావల్సిన అవసరం ఉంది అన్నారు. రావణాసురుడు సీతాదేవిని అపహరించి లంకకు తీసుకువెళ్లి... తను నువ్వు పెళ్లి చేసుకుంటే రాజ్యానికి రానివి అవుతా వని రావణుడు సీతను కోరినప్పటికీ... సీత దేవి రావణుని సామ్రాజ్యం లో నే తిరస్కరిస్తుంది. ధర్మాన్ని పాటిస్తూ మనోధైర్యాన్ని నింపుకొని ధైర్యంతో రాముని కోసం పరితపిస్తుంది. నేటి సమాజంలో ఉన్నత చదువులు చదివిన వారు సైతం తనను తాను రక్షించు కోలేని పరిస్థితిలో నేటి సమాజం ఉంది. రోజు ఉదయాన్నే ఏ పత్రిక చూసిన ఏ ఛానల్లో చూసిన మహిళలపై అత్యాచారాల వార్తలే ఎక్కువ కనిపిస్తుంటాయి. దీనికి మూలం తల్లిదండ్రులు తమ పిల్లలకు మన యొక్క చరిత్రను పరిచయం చేయకపోవడం. ఈ కార్యక్రమంలో గిరిదారి సంస్థ వ్యవస్థాపకులు, అర్‌యస్‌యస్ ప్రాంత కార్యవాహ వసంతం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బసవన్న గుడి కాలనీలో బతుకమ్మ



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని బసవన్న గుడి కాలనీ లో శుక్రవారం రోజు రాత్రి కాలనీ మహిళలు బతుకమ్మ సంబరాలను చేశారు మహిళలు బతుకమ్మను పూలతో అలంకరించి పెద్ద మొత్తంలో పాల్గొని పాటలు పాడి బోడ్డెమ్మలు వేశారు దసరా పండుగ సందర్భంగా కాలనీలో ఆడపడుచులు రావడంతో కాలనీలో పండుగ వాతావరణం ఆగిపిస్తుంది

## విద్యతోనే ప్రపంచాన్ని మార్చగలం

(మొదటి పేజీ తరువాయి)



వచ్చిన పది నెలలలో మూడు నెలలు ఎన్నికల కోడ్ తోనే ముగిసిందని ఏడు నెలల కాలంలోనే ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం గర్వంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని, ఆదివారం కూడా ముఖ్యమంత్రి సెక్రటేరియట్ వస్తున్నారని ప్రశంసించారు. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్ని వదిలేసి పేదల కోసం సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చారని, అభివృద్ధిపనులకోసం ప్రభుత్వం పైనే తిరగబడే నాయకుడని ప్రశంసించారు. ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఎన్నికల సమయంలో పాదయాత్రలో పేద ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కోటి రూపాయలు ఖర్చుపెట్టి ఉచితంగా షూ పంపిణి చేశారని గుర్తు చేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలో సుమారు 100 కోట్ల మంది మహిళలు బస్సులో ప్రయాణించారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు కరెంట్ బిల్లు మాఫీ చేశామని, రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశామని, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన అప్పులకు అరవేల కోట్లు కాంగ్రెస్ సర్కార్ ఇప్పటికీ వడ్డీ కడుతుందని కోమటిరెడ్డి వెంకటరెడ్డి వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీని జీతాలు ఇస్తున్నామని, ప్రభుత్వ బడ్జెట్ ను దుబార చేసి హరీష్ రావు రుణమాఫీపై అర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష నాయకులు విమర్శించలే కాబట్టే విమర్శిస్తున్నారని పేర్కొన్నారు. చదువు లేకుంటే అభివృద్ధికి దూరమైనట్టేనని మంత్రి పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం కోసం 150 కోట్లతో నిర్మాణం చేపడుతుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒకేరోజు 28 నియోజకవర్గాలలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు శంకుస్థాపనలు చేశారని తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, జిల్లా అధికారుల వల్ల జిల్లాలో భూకబ్జాల బంద్ అయ్యాయని తెలిపారు. పాఠ శాల నిర్మాణం కోసం మొత్తం 25 ఎకరాల అవసరం అవుతా యని, ప్రస్తుతం 18 ఎకరాలు ఉందని, మిగతా భూమి కోసం ప్రపోజల్ పంపామని వివరిం చారు. తెలంగాణలో మొత్తం స్టేట్లో 3 క్రికెట్ స్టేడియాలలో భాగంగా ఒక స్టేడియం బాలానగర్ మండలా నికి వస్తదని ఆశ భావం వ్యక్తం చేశారు. పాఠశాలల మరమత్తుల కోసం 70 కోట్లు అవసరం అవుతాయని, తండాల రోడ్ల శంకుస్థాపనకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని తీసుకొద్దామని తెలిపారు. అనంతరం మహబూ బ్నగర్ ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. విద్యా తెలంగాణగా తెలంగాణరాష్ట్రం గ్రూపు దిద్దుకుంటుందని తెలిపారు. విశ్వవిద్యాలయాలల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు పెంచుకునేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం తల్లిదండ్రుల మాదిరిగా ఆలోచించి కోట్ల రూపాయలు విలువ చేసే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి పూనుకోవడం జరిగిందని అన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, జిల్లా ఎస్పీ జానకి తదితరులు మాట్లాడారు. జడ్చర్ల నియోజకవర్గానికి విచ్చేసిన మంత్రి కోమటిరెడ్డికి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా విద్యాధికారి రవీందర్, మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఉప తాసిల్దార్ నిఖితారెడ్డి, వివిధ శాఖల అధికారులు, బాలానగర్ ఎస్ఐ తిరుపాజీ, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## నల్లమల్ల మహా బతుకమ్మ మ్యూజికల్ నైట్ ప్రోగ్రాం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఎంపీలు



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం వెనకాల గల చితరాల గుట్టలో శుక్రవారం సాయంత్రం నిర్వహించనున్న నల్లమల మహా బతుకమ్మ మ్యూజికల్ నైట్ ప్రోగ్రాం ఏర్పాట్లను శుక్రవారం ఉదయం నాగర్కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవితో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఉమామహేశ్వర చైర్మన్ మాధవరెడ్డి మార్కెట్ చైర్మన్ అలివేల మల్లేష్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కలిసి పనులను పరిశీలించారు.

## కొత్తకోటలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**కొత్తకోట మేజర్న్యూస్:** తె లంగాణ సంస్కృతి మహిళల ఆత్మగౌరానికి నిదర్శనమైన బతుకమ్మ పండుగ సంబ రాలు కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలో మహిళలు గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. మదనాపురం రోడ్డు రచ్చకట్ట రెడ్డీ కాలనీ మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారుచేసి పట్టణ నలుమూలల ఊరేగింపు చేస్తూ బుడ్డెమ్మలు కోలాటాలు పలకల భజనలు ఆటపా టలతో పట్టణ ప్రజలను ఆకర్షించేలాఘనంగా సంబరాలు కొనసాగించారు. దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దశాబ్దాల కాలంగా అన్నగారిపోతున్న బతుకుల్లో వెలుగులు నిండాలని రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి పూజలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు. పూల వేడుకలో ఆడపడుచులు, యువతులు, చిన్నారుల ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కచ్చకట్ట రెడ్డి కాలనీల కుటుంబీకులు మహిళలు, యువతి యువకులు, పట్టణ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రిష్ణగిరి గ్రామంలో బిజెపి పార్టీలో చేరిన యువకులు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండలంలోని క్రిష్ణగిరి గ్రామం నుండి వివిధ పార్టీల నుండి యువకులు జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిజెపిలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో మూడవసారి కేంద్రంలో అధికారంలోకి రావడానికి బీజేపీ కార్యకర్తల సమిష్టి కృషితోనే సాధ్యమైందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలుకు సాధ్యం గాని 6 గ్యారంటీల మాటున 420 అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు మినహా ఏ ఒక్క హామీని అమలుపరచలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు అసెంబ్లీ సమన్వయకర్త మున్నూరు రవీందర్ ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ జిల్లా కోశాధికారి బాసెట్టి శీను ఉపాధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి%ు% మీడియా ఇంచార్జ్ పెద్దిరాజు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గంధం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు పి రాములు టిఆర్ఎస్ నాయకుడు పిసిను ఇల్లాలు కాంగ్రెస్ నాయకుడు పి రమేష్ నవీన్ హరికృష్ణ బాలకృష్ణ పి వంశీ వి నరేష్ వి మోహన్ ఆనంద్ కె చరణ్ శ్రీ శ్రీ రామ్ సి శ్రీరామ్ పి అరవింద్ పి భరత్ శ్రీ మహేష్ వి మహేష్ పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న డాక్టర్ అనురాధ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలోని మరియు భ్రమరాంబ దేవస్థానంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయంలోని, అంబ గుడి దేవస్థానంలోని, దేవి శరన్నవరాత్రుల సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి సి బి ఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు, భక్తులు ప్రజలు, పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం పత్రికా రంగం

**- ప్రజల హృదయాలలో చెరగని ముద్ర సూర్య దినపత్రిక**

**- చరిత్రకు నిలువుటద్దం సూర్య 18 వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక**

**- డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభమైనటువంటి పత్రికా రంగంలో అడుగుపెట్టి నూతన వరవడిని సృష్టిస్తూ అనతి కాలంలోనే ప్రజల హృదయాలలో సూర్య దినపత్రిక చెరగని ముద్ర వేస్తున్నదని డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు.శుక్రవారం సూర్య దినపత్రిక 18వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను తన భార్య సామాజిక సేవకురాలు, సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్, అమ్రాబాద్ మాజీ జెడ్పిటిసి డాక్టర్ అనురాధతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అక్షరమే ఆయుధంగా ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తూ సూర్య 18వ వసంతం లోకి సూర్య దినపత్రిక అడుగిడడం హర్షణీయ మని అన్నారు. పత్రికారంగా సేవలు వెలకట్టలేవని, ప్రపంచంలో ఏ మూల ఏ సంఘటన జరిగినా వాటి పూర్తి వివరాలను పత్రికలో ప్రచురించి ప్రజలకు,సమాజానికి తెలియ జేయడంలో పత్రికలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయని అన్నారు. సమాజంలో సమస్యలను వెలికి తీసి వాటి పరిష్కారానికి పత్రికల పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. ఈ సంచికలో ప్రకటనలకే పరిమితం కాకుండా ఉమ్మడి పాలమూరు జిల్లాలోని వివిధ ప్రాంతాలలోని చారిత్రక అంశాలను, నేపథ్యాన్ని అదేవిధంగా అచ్చంపేట నియోజక వర్గంలోని నల్లమల్ల అటవీ అందాలతో పాటు దేవాలయాలలో ధార్మిక విశేషాలు మరుగున పడకుండా భవిష్యత్ తరాలకు అందించుటకు ఈ ప్రత్యేక సంచిక దోహదపడుతుందని అన్నారు. నల్లమల అడవి ప్రాంతంలో పర్యాటక శోభ తీసుకురావడానికి చర్యలు చేపట్టినట్టు వెల్లడించారు. నల్లమల అటవీ ప్రాంతంలో నివసి స్తున్న చెంచు యువకులకు జీవనో పాధి కల్పించి గైడ్ గా నియమిస్తూ జంగిల్ సఫారీ ద్వారా ఆన్లైన్లో బుక్ చేసుకున్న పర్యాటకులకు ప్రకృతి సౌందర్యాలు, చారిత్రాత్మకమైన ప్రదేశాలు తిలకించి వాటి విశేషాలు తెలుసుకోవడంతో పాటు మధురాను భూతి పొందవచ్చునని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వర రావు, మండల వర్కింగ్ అధ్యక్షులు లక్ష్మణ్, అచ్చంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లంగొండ్ల రాజు,పట్టణ అధ్యక్షులు పూజారి కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పూజారి భాస్కర్, కాంగ్రెస్ బీసీ నాయకులు శ్రీశైలం, అంబటిపల్లి సాయి రెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరమ్మ, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, నందిని,తదితరులు పాల్గొన్నారు.

# బీసీల సామాజిక, ఆర్థిక, కుల సర్వేకు ఆదేశాలిచ్చిన సీఎం రేవంత్ రెడ్డి

**- టిపిసిసి గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి**



**దరూర్ మేజర్ న్యూస్ :** బిసిల సామాజిక,ఆర్థిక,కుల సర్వే తక్షణమే ప్రారంభించి 60 రోజులలో పూర్తి చేసి స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల ధరూర్ రవి హర్షం వ్యక్తం చేశారు, బీసీలకు రాజకీయంగా అవకాశం కల్పిస్తూ సామాజిక న్యాయం దిశగా పాలన కొనసాగిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ఒక ప్రకటనలో టిపిసిసి గద్వాల గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి బీసీ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఇందిరమ్మ పాలనను గుర్తు చేస్తూ ప్రజా పరిపాలన కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. బీసీ కులగణన తర్వాత జరిగే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాపాలన కొనసాగిస్తూ అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితమ్మ సూచనలకు అనుగుణంగా పథకాలను ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి సైనికుడి లా కృషి చేసి పార్టీ బలోపేతానికీ కృషి చేస్తానని ధరూర్ రవి ఒక ప్రకటనలో అన్నారు.

# సింహవాహినిగా మహిషాసుర మర్దినికి భక్తులు ప్రత్యేక పూజలు

**- అమ్మవారి పూజ కార్యక్రమంలో ఉల్వాల లక్ష్మి శేఖర్ రెడ్డి దంపతులు**



**కొత్తకోట మేజర్ న్యూస్ :** దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాల ఏర్పాటులో భాగంగా శుక్రవారం అమ్మవారు మహిషాసుర మర్ధినిగా దర్శనమిచ్చింది. అష్టభుజాలతో సింహమాయినిగా అవతరించిన అమ్మవారి పూజా కార్యక్రమంలో గౌవురెడ్డి పల్లి రిషి చికెన్ వ్యాపార నిర్వాహకులు ఉల్వాల లక్ష్మి శేఖర్ రెడ్డి దంపతులు, దీపిక శివ దంపతులు శోభ రాణీ , శేషి కుమార్ కుటుంబ సభ్యులు పాల్గొని అమ్మవారికి నూతన పట్టు వస్త్రాలు సమర్పించి.. పసుపు కుంకుమలతో అర్చన చేస్తూ పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించి.. ఆ జగన్మాత కృపకు పాత్రులయ్యారు. అనంతరం భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటూ ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఉల్వాల లక్ష్మి శేఖర్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ అమ్మవారు మహిషాసురుడనే రాక్షసుడిని సంహరించి ఉగ్రరూపాన్ని దాల్చినట్లుగా పేర్కొన్నారు. సకల దేవి దేవతల శక్తులన్నీ ఈ దేవిలో మూర్తి భవించాయని.. మానవ నేత్రంతో చూడటానికి సాధ్యం కానీ దివ్య తేజస్సుతో అనేక ఆయుధాలతో సింహవాహినియై దుర్గమ్మ భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తుందన్నారు. మహిషాసుర సంహారం జరిగిన రోజునే మహర్నవమిగా ఈ రోజును జరుపుకోవడం భక్తులు చేస్తారు. ఈ రోజున చండీ సప్తశతీ హెూమం చేస్తారని.. ఈ హెూమాన్ని చేస్తే శత్రుభయం తొలగి అన్ని విధాలుగా విజయం కలుగుతుందని భక్తులు ప్రగాఢ విశ్వాసంగా పేర్కొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులు తీర్థ అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గౌవురెడ్డి పల్లి రిషి చికెన్ వ్యాపార నిర్వాహకులు ఉల్వాల లక్ష్మి శేఖర్ రెడ్డి దంపతులు, దీపిక శివ దంపతులు శోభ రాణీ , శేషి కుమార్ కుటుంబ సభ్యులు కాలనీవాసులు గ్రామ పట్టణ ప్రజలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యవసర ధరలు తగ్గించాలి....

**- సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం జమిలి ఎన్నికలు - సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జాన్ వేస్లీ..**




**వీపనగండ్ల. మేజర్ న్యూస్ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తూ పేద. మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జాన్ వేస్లీ అన్నారు. శుక్రవారం మండల కమిటీ సమావేశన్ని వీపనగండ్ల లోని కామ్రేడ్ నరసింహ భావనంలో మండల నాయకుడు మాజీ సర్పంచ్ మండ్ల కృష్ణయ్య అధ్యక్షతన జరుగగా అయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పెరిగిన నిత్యవసర ధరలను తక్షణమే తగ్గించి ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడాలని అయన కోరారు. ఇటీవల కేంద్రం నిత్యవసర వస్తువులపై ట్యాక్స్ పెంచడం వల్లే ధరలు పెరిగాయని అయన అన్నారు. పెట్రోల్. డీజిల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తేవాలన్నారు. అంతర్జాతీయ మార్కెట్ లో ముడిచమురు ధరలు తగ్గిన కంపెనీలు ధరలను తగ్గించకపోవడం ఎంత వరకు సమంజసమో ప్రధానియే స్పష్టత ఇవ్వాలని అయన డిమాండ్ చేశారు. ప్రధాని మోడీ దేశంకోసం ధర్మంకోసం అంటు దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్ముకుంటున్నారని అయన అన్నారు. మోనిటేషన్ పైప్ లైన్ పేరుతో ఆరులక్షల కోట్ల విలువైన ఆస్తులను ప్రయివేట్ వ్యక్తులకు ధారదాత్తమ్ చేశారాని ఆయన ఆరోపించారు. నవంబర్ 15వరకు గ్రామాలలో సభలు. సమావేశాలు. సదస్సులు నిర్వహించి కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రజలకు వివరించి కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు. ఇటీవల కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిన ఒకే దేశం ఒకే ఎన్నిక సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం అని ఆయన అన్నారు. జమిలి ఎన్నికలకు సీపీఎం వ్యతిరేకం అని జాన్ వేస్లీ స్పష్టం చేశారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎండి. జబ్బార్. జిల్లా కార్యవర్గ సభ్యుడు పుట్టా ఆంజనేయులు. మండల కార్యదర్శి డి. బాల్ రెడ్డి. మండల. గ్రామ శాఖల నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ డీకే అరుణమ్మ



**మరికల్ మేజం ్న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో శ్రీ మల్లికార్జున భ్రమరాంబ దేవా లయంలో నిర్వ హించిన నవరాత్రి వేడుకల్లో భాగంగా లక్ష్మీదేవిగా అమ్మవారిగా అలంకరించి వేడుకల్లో ఎంపీడీకే అరుణమ్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీకే అరుణమ్మ మాట్లాడుతూ అష్టైశ్వర్యాలు ప్రసాదించే మహాలక్ష్మి దేవి అమ్మవారి దయతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నారు. జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు. జిల్లా కన్వీనర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి. జిల్లా అధికార ప్రతినిధి నర్సంన్ గౌడ్. మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి. కన్వీనర్ వేణుగోపాల్. అయ్యప్ప (అడ్వకేట్). పోలమోని రమేష్. శెట్టి మహేష్. వెంకటేష్. చెన్నయ్య అశోక్. నిఖిల్ .మహేష్ భాజపా సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## మహిషాసుర మర్ధిని అలంకరాణలో అమ్మవారు



**చారకొండ, మేజర్‌న్యూస్:** మండలం లోని గోకారంలో దుర్గామాత కమిటీ నిర్వహకుల ఆధ్వర్యంలో దుర్గామాతను ప్రతిష్టించడంతో శరన్నవరాత్రి ఉత్సవా ల్లో భాగంగా భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం మహిషాసుర మర్ధిని అలంకరాణతో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. చంద్రాయన్పల్లి గ్రామానికి చెందిన రామనాథం భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం దసరా పండగను పురస్కరించ కొని గ్రామస్థుల ఆధ్వర్యంలో సిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకుడు దేరం లక్ష్మణ్ శర్మ జమ్మివృక్షం నాటి పూజలు నిర్వహించారు కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పగడాల ఆంజనేయులు. ఆలయ కమిటీ సభ్యులు బాధమోని సత్తయ్యగౌడ్, వెంకటేష్పురి, దామర్ల మల్లేష్ లింగం, జక్కుల మల్లేష్, దామర్ల శ్రీను, దామర్ల హరిష్ రమేష్, కేశమోని రమేష్, బాధమోని శేఖర్, పగడాల వెంకటయ్య, బొడ్డుపల్లి నర్సింహ, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న మాజీ మంత్రి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండ లం బుద్ధారం గ్రామంలో రాత్రి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని అమ్మవారి ఆశీస్సులు కలగాలని కోరారు అంతకు ముందుకు గ్రామస్తులు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని కి శాలువాతో సన్మానించారు.

## మహిషాసుర మర్ధినిగా అమ్మవారు దర్శనం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు మహిషాసుర మర్ధిని దేవిగా అమ్మవారుశుక్రవారం రోజు భక్తులకు దర్శనమిచ్చారు శ్రీ చెన్నకేశవ ఆలయంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు అమ్మవారికి అలంకరణ అభిషేకాలు అష్ట దిక్పాలకుల పూజ అష్టోత్తర శతనామ స్తోత్రం కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు పూజారులు రంగాచార్యులు గోపాలచారి రాఘవేంద్ర ఆచార్యులు ఉన్నారు.



**దామరగిద్ధ మేజర్ న్యూస్ :** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోనీ వత్తుగుండ్ల గ్రామంలో యువ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారు చివరి రోజు మహిషశూర వర్ధినిగా భక్తులకు దర్శనమిచ్చారు ఈ ఉత్సవాల్లో భాగంగా మహిళలు గత 8 రోజులుగా బతుకమ్మ ఆట పాటలతో ఎంతో అంగా రంగా వైభవంగా భక్తి శ్రద్ధలతో నృత్యలతో చూపారులాను ఆకట్టుకున్నాయి కార్యక్రమంలో యువ ఫ్రెండ్స్ కమిటీ నాయకులు మ్యకాలి అశోక్ , యాదవ సంఘం నాయకులు గొల్ల చిన్న కన్కప్ప అమ్మవారి విగ్రహ ధాత గొల్ల అంజి ,ఆర్ ఎంపి డాక్టర్ కార్తీక్ బతికే రమేష్ శంకర్ ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గడపకు గడపకు బిజెపిని తీసుకెళ్లండి

### - మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యులు డీకే అరుణ - బీజేవైఎం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం తీలేరు గ్రామంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ శివాజీ విగ్రహానికి పూలమాల బిజెపి పార్టీ జెండా ఎగరవేసి పార్టీ డిజిటల్ సభ్యతలను నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. మరికల్ మండల కేంద్రంలో ఇందిరా గాంధీ చౌరస్తా దగ్గర బిజెవైఎం ఆధ్వర్యంలో డిజిటల్ సభ్యత నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రజలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో బిజెపికి మంచి పరిస్థితులు కనబడుతున్నావని మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దడమే కాకుండా భారత దేశ అభివృద్ధి శాంతిభద్రతలు కాపాడడంలో దేశ రక్షణ విషయంలో మరియు నరేంద్ర మోడీ పరిపాలన అవినీతి లేని పరిపాలనకై భారతీయ జనతా పార్టీ చేస్తున్న కృషికి ఆకర్షితులై ప్రతి ఒక్కరు బిజెపి సభ్యత్వం తీసుకోవడం చాలా సంతోషం ప్రజల అందరిని భాగస్వామ్యం చేయాలని పిలుపు ఇచ్చారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు. జిల్లా కన్వీనర్ బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి .జిల్లా అధికార ప్రతినిధి నర్సంన్ గౌడ్. మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి. కన్వీనర్ వేణుగోపాల్. పోలమోని రమేష్. శెట్టి మహేష్. వెంకటేష్. రాజేష్. చెన్నయ్య. అశోక్. నిఖిల్. మహేష్ భాజాప సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పార్ట్ టైం టీచర్ల అండగా ఉంటాం : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్ :** గురుకుల పార్ట్ టైం టీచర్లకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి భరోసా ఇచ్చారు. శుక్రవారం ఆయన నివాసంలో గురుకుల పార్ట్ టైం టీచర్లు కలిసి శాలువాతో సత్కరించడంతోపాటు వినతిపత్రం అందించారు. గతంలో పార్ట్ టైం టీచర్లను తొలగించినప్పుడు వెంటనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. అప్పటికప్పుడు పరిష్కరించి తిరిగి ఉద్యోగాలు పొందేందుకు ఎమ్మెల్యే సహకరించారని పార్ట్ టైం టీచర్లు తెలిపారు. తాజాగా ఉద్యోగ భద్రతతో పాటు వేసవి సెలవుల సమయంలో సైతం జీతం, సమాన పనికి సమాన వేతనం, ఇతర సదుపాయాలు కల్పించాలని పార్ట్ టైమ్ టీచర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. రెండు మూడు రోజుల్లో సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం పార్ట్ టైం టీచర్లు ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా పార్ట్ టైమ్ టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ బసవరాజు, సెక్రటరీ ఆంజనేయులు, విజయ్, శ్రీనివాసులు, రాజు, నవీన్, నరసింహ, గీత, నిర్మల దేవి, పద్మ, ఆంజనేయులు, విజయ్ వివిధ పాఠశాల,కళాశాల ప్రెసిడెంట్లు , పార్ట్ టైం టీచర్స్ పాల్గొన్నారు.

## వాసవి మాత ఆలయంలో అంగరంగ వైభవంగ చండీ హెూమం, పూర్ణాహుతి



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణంలో వెలిసిన వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 19వ దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉదయం గణపతి ప్రార్ధన, కలశ పూజ, అమ్మవారికి గాయత్రీ దేవి అలంకరణ, చండీ హెూమం, పూర్ణాహుతి, నవ కళశ ఉద్వాసన, విశేష పూజలు ఘనంగా నిర్వహించారు, గురువారం రాత్రి హంస వాహనంపై అమ్మవారి తెప్పోత్సవం ఘనంగా నిర్వహించారు.వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఏర్పాటుచేసిన కొలనులో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు హంస వాహనంపై జలవిహారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు,భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారి కోనేరు చుట్టూ అడుగుల భజన, పలకల కోళ్ల తో అమ్మవారి పాటలతో భజనలు చేశారు, అలాగే మహిళలు దాండియా నృత్యాలు చేస్తూ అందరిని అలరించారు, మొదటగా స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి,లలితమ్మ దంపతులు ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత 18 సంవత్సరాల నుండి దసరా నవరాత్రులు ఘనంగా జరుపుకుంటున్నామని, అందులో భాగంగా సాక్షాత్తు తిరుమల తిరుపతి దేవస్థానం వారు తిరుమల కోనేరులో స్వామివారిని జలవిహారంలో ఏలా చేస్తారో అదే మాదిరిగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఎక్కడ లేని విధంగా మక్తల్ పట్టణంలో అమ్మవారు హంస వాహనంపై జలవిహారం చేయడం, దానిని తిలకించడానికి వచ్చిన భక్తులు అమ్మవారి దర్శించుకుని, అమ్మవారి కృపకు పాత్రులవడ అదృష్టం అమ్మవారు మాకు కల్పించడం, ఈ తెప్పోత్సవం ద్వారా పట్టణ పరిసర గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు, ఈ కార్యక్రమంలో, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్తా, ఆలయ కమిటీ అధ్యక్షుడు కట్టా సురేష్, మాజీ సర్పంచ్ కొత్త సూర్యనారాయణ గుప్తా, తాహసిల్దార్ సతీష్ కుమార్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి. కొండయ్య, నేరేడుగం పశ్చిమాది విరక్త మఠం సిద్ధి లింగేశ్వర స్వామీజీ,గణేష్ కుమార్, ప్రజా ప్రతినిధులు, ఆర్యవైశ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కొన్నూరు తండాలో పర్యటించిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం కొన్నూరు తండా లో బీఆర్ఎస్ నాయకులు రాజు నాయక్ నిర్మించుకున్న నూతన గృహం ను సందర్శించి శుభాకాంక్షలు తెలిపిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి. అనంతరం రాజు నాయక్ గృహం ఆవరణలో మొక్కను నాటారు. అలాగే కొన్నురు తాండ లో శివుడు నాయక్, రాములు నాయక్,నూతనంగా గృహాలను నిర్మించుకున్నందుకు గాను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ బి ర్ ఎస్ మహిళా అధ్యక్షురాలు అనంత జయంతి, శివాకేశవరెడ్డి,అచ్యుత్ రెడ్డి,మహేష్ యాదవ్, రాజకుమార్, సత్యం యాదవ్, మొగిలిన్న, తిరుపతయ్య, విజయేందర్ రెడ్డి, గాంధీ నాయక్, శాలిమియా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కళ్యాణ్ నగర్ తండాలో బతుకమ్మ సంబరాలు



**కోయిల్ కొండా మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న కళ్యాణ్ నగర్ తండా గ్రామపంచాయతీ లోని భీ ఆర్ఎస్ పార్టీ నాయకులు( మాజీ ఉపసర్పంచ్ )సీతాబాయి రాము నాయక్ ఆధ్వర్యంలో గిరిజనులు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు సీతాబాయి రాము నాయక్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ సందర్భంగా, లక్కీ డ్రా నిర్వహించడం జరిగిందన్నారు. లక్కీ డ్రా లో 33 మంది గిరిజన మహిళలు 100 రూపాయలు చెల్లించి పాల్గొన్నారు అని తెలిపారు. లక్కీ డ్రా లో గెలుపొందిన మొదటి బహుమతి శిరీష కు 1 ,1/2 తొలం నర వెండిని అందించడం జరిగిందని తెలిపారు. 2 వ బహుమతి గెలిచిన నీలి బాయికి తులం వెండి, బతుకమ్మ చీర అందించడం జరిగిందని తెలిపారు. గిరిజన మహిళలు చెల్లించిన వంద రూపాయలు బతుకమ్మ సంబరాలకు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం గ్రామంలో బతుకమ్మను ఊరేగింపు తీసి డీజే పాటలతో గిరిజన లు నృత్యాలు చేయడం జరిగింది. అదేవిధంగా గిరిజన మహిళలందరికీ చీరలు పంపిణీ చేయడం జరిగినది తెలిపారు. కళ్యాణ్ నగర్ తాండకు చెందిన కాట్రావత్ గోపాల్ నాయక్ అన్నదానం ఏర్పాటు చేశారని తెలిపారు.గిరిజన నాయకులు గిరిజన మహిళలు పాల్గొని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, కుటుంబ సభ్యులు, అభిరామ్ ,మాధురి, పొట్టి రవి, వినోద్ గిరిజన పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మట్టిలో మాణిక్యం, చిన్న వయసులో డీఎస్సీ ఉద్యోగం



**ఐజ మేజర్ న్యూస్ :** ఇటీవల విడుదలైన డిఎస్సి ఫలితాలలో జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం ఉప్పల గ్రామానికి చెందిన దొడ్ల ప్రవీణ్ కుమార్ తండ్రి దండోరా ఏసేపు ఇతను అతి చిన్న వయసులో డిఎస్సి ఎంపిక కావడం జరిగింది. ప్రవీణ్ కుమార్ నిరుపేద కుటుంబంలో పుట్టి వ్యవసాయ కూలి పనులు చేస్తూ పదవ తరగతి వరకు ఉప్పల గ్రామంలో ఇంటర్మీడియట్ మదనాపురం లో ఏంఏ తెలుగులో నేషనల్ లెవెల్ లో నెట్ - జెఆర్ఎఫ్ సాధించి ఉస్మానియా యూనివర్సిటీలో ప్రస్తుతం పీహెచ్డీ చేస్తూ ఇటీవలే జరిగిన డీఎస్సీలో తెలుగు లాంగ్వేజ్ పండిట్ పోస్ట్ కి ఎంపిక కావడం జరిగింది. ప్రవీణ్ కుమార్ ప్రస్తుతం ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్ కాశీం పర్యవేక్షణ లో జోగులాంబ గద్వాల్ జిల్లా ఆధునిక సాహిత్యం అనే అంశం మీద పరిశోధన చేస్తున్నాడు, ఈ సందర్భంగా అతనికి తల్లిదండ్రులకు ఉప్పల గ్రామంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర గ్రామ యూత్ సభ్యులు, గ్రామస్తులు సన్మానించారు. అలాగే గ్రామ నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడుతూ భరోసాగా ఉండాలని అన్నారు.

## పేదింటి బిడ్డకు గవర్నమెంట్ ఉద్యోగం

### - అభినందనలు తెలియజేసిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, బీసీ పొలిటికల్ జేఏసీ అధ్యక్షులు మహేందర్ నాయుడు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గొల్ల రాములమ్మ, కీ. శే.గొల్ల సవరయ్య ల కుమారుడైన రవి మొన్న వెలబడిన డీఎస్సీ ఫలితాలలో ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన రవిని గ్రామపెద్దలు, నాయకులు అభినందించి శాలువాతో సన్మానించి సత్కరించారు. నాయకులు మాట్లాడుతూ నిరుద్యోగుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని మదనాపూర్ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, బిసి పొలిటికల్ జేఏసీ మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టిన పేదింటి బిడ్డ టీచర్ పోస్టు దక్కించుకోవడం చాలా సంతోషకరమని అతి చిన్న వయసులో టీచర్ ఉద్యోగం పొంది గ్రామానికి మంచి పేరు తెచ్చినటువంటి రవినిచూసి యువత స్పూర్తి పొందాలని అన్నారు. విద్యార్థులు చదువులో రాణిస్తూ ఉన్నతంగా ఎదిగి జన్మనిచ్చిన తల్లితండ్రులకు, గ్రామానికి పేరు ప్రతిష్టలు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజి రెడ్డి, సాయిబాబా, వాయిపట్ల పెద్ద కొండన్న, సుతారం మహేష్, బాలకృష్ణ, బడికిని దేవేందర్, శీను తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : పిఎచ్ సి డా. రాజశేఖర్



**వీపనగండ్ల. మేజర్ న్యూస్ :** గ్రామాలలో ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల సిజనల్ వ్యాధులు బారిన పడకుండ ఉండేందుకు దోహద పడుతుందని పిఎచ్ సి డాక్టర్ రాజశేఖర్ అన్నారు. శుక్రవారం ఫ్రై డే. డ్రై డే లో భాగంగా మండలంలోని కల్వరాల గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇళ్ల దగ్గర ఎక్కువ రోజులు నిల్వ ఉన్న నీటిని పారభోశారు. అదే విదంగా పాత టైర్లు. ప్లాస్టిక్ డ్రమ్ములలో నిల్వ ఉన్ననీటిని పారా భోసి నిల్వ నీటి వల్ల ప్రజలకు కలిగే ఇబ్బందులను వివరించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సునీత అంగన్వాడీ కార్యకర్తలు. ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహణ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** విజయదశమి పండగను పురస్కరించుకుని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆర్ఐ నరసింహ ఆయుధ పూజ, ఎంటిఓ ఆర్ఎస్ఐ శివశంకర్ వాహన పూజా కార్యక్రమనీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ నరసింహ మాట్లాడుతూ విజయదశమి పండగ సందర్భంగా జిల్లా ప్రజలకు, అధికారులకు ముందుగా విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకుంటారన్నారు. చెడును పారద్రోలెందుకు పోలీస్ విభాగం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో పండగను జరుపుకోవాలని తమ అనుకున్న పనులు విజయవంతం అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఎస్ఐ లు, అర్ముడు రిజర్వు పోలీసులు మొదలగు వారు పాల్గొన్నారు.

## హంతకుడిని అరెస్టు చేసిన పోలీసులు

**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ధర్మ తండా %ఎ/ూ% పాటిగడ్డ తాండ గ్రామం చెందిన మృతురాలు పాత్లావత్ శాంతమ్మ భర్త భద్ర నాయక్ వయసు 42 సంవత్సరాలు కులం ఎస్టి లంబాడ వృత్తి కూలి. మృతురాలు కూలి పని చేసుకుంటూ జీవిస్తూ ఉండేది ఆమెకు ముగ్గురు కూతుర్లు ఒక కుమారుడు 8-10-2024 తేదీన మధ్యాహ్నం తన ఇంటి నుండి కూరగాయల కోసం వనపర్తికి రాగా గాంధీ చౌక్ సమీపంలో బత్తిని ప్రభాకర్ అనే వ్యక్తి మద్యం మరియు డబ్బులు ఆశ చూపి ఆమెను ప్రలోభ పెట్టి శారీరకంగా అనుభవించాలనే ఉద్దేశంతో గాంధీ చౌక్ లో ఉన్న వైన్ షాప్ దగ్గర ఆమెతో మద్యం తాగి అతని బైక్ పైన ఎక్కించుకొని బుద్ధారం వైపు వెళ్లే బీటీ రోడ్డు పక్కల చీమనగుంట పల్లి గ్రామ శివారులో చెట్ల పొదల్లో గల బావిగడ్డపైకి తీసుకెళ్లి ఆమెతో శారీరకంగా కలిసిన తర్వాత ఆమె డబ్బులు అడగగా అతని వద్ద డబ్బులు లేనందున ఎలాగైనా చంపాలనే ఉద్దేశంతో బావిగడ్డపై నుంచి నీటిలోకి తోసి మునగకపోవడంతో కాలుతో తొక్కి పట్టి చనిపోయిన తర్వాత బయటకు వచ్చి తన బైక్ ను తీసుకొని ఇంటికి వెళ్ళాడు తర్వాత మరుసటి రోజు ఉదయం పక్క పొలం వారు బావిగడ్డ మీద మద్యం సీసాలు వాటర్ బాటిల్స్ ప్లాస్టిక్ గ్లాసులు ఒక జత చెప్పులు మరియు బాయిలో ఆకుపచ్చ చీర తేలియాడుతుండగా, బావికి కొద్ది దూరంలో కూరగాయల సంచి పర్సును పరిశీలించి పర్సులో ఉన్న ఆధార్ కార్డుతో మృతురాలు అడ్రస్ కు సమాచారం ఇవ్వగా ఆమె కుటుంబ సభ్యులు వచ్చి అక్కడ పడి ఉన్న వస్తువులను చూసి అవి మృతురాలకు చెందినవిగా గుర్తించి పోలీసు వారికి సమాచారం ఇవ్వగా వనపర్తి సిఐ వనపర్తి రూరల్ ఎస్సై గారు మరియు సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి, ఫైర్ డిపార్ట్మెంట్ సాయంతో శవాన్ని నీటి నుండి బయటకు తీశారు సంఘటన స్థలంలో పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించగా ప్రభాకర్ యొక్క ఆధార్ కార్డు మరియు అతని బైక్ ఆర్సి లభించినవి వాటి ఆధారంగా ప్రభాకర్ కోసం వెతుకుతుండగా 11-10-2024 రోజు మధ్యాహ్నం సమయంలో గాంధీ చౌక్ దగ్గర బైక్ పై వెళు చుండగా పోలీసులు వారు చూసి పట్టుకొని విచారించగా తను చేసిన నేరము ను ఒప్పుకున్నాడనీ కావున అతనిని జ్యుడీషియల్ రిమాండ్కు పంపించినట్లు తెలిపారు.

## బస్సు ఢీకొని ఎద్దు మృతి వ్యక్తికి స్వల్ప గాయాలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన గంప మల్లేష్ శుక్రవారం తెల్లవారుజామున తన కాడెద్దులతో పొలం పనుల నిమిత్తం రాయచూరు 167 అంతర్జాతీయ ప్రధాన రహదారిపై నడుచుకుంటూ వెళుతుండగా హైదరాబాద్ నుండి రాయచూరుకు వెళ్తున్న ఆర్.టి.సి %ూ 08 ్గ % 0283 నెంబర్ గల బస్సు వెనుక నుండి ఢీకొన్నది. మల్లేష్ కు స్వల్ప గాయాలు కాగా ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. ఎద్దు మృతితో మల్లేష్ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. జీవనాధారమైన ఎద్దు మృతి చెందడంతో మల్లేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**గండీడ్ మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బోరు కృష్ణయ్య ఆధ్వర్యంలో గండీడ్ మండల అంబేద్కర్ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు.గండీడ్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షునిగా హస్నాబాద్ వెంకటయ్య,ప్రధాన కార్యదర్శిగా కామి వెంకట్ రాములు, ఉపాధ్యక్షులు నర్సింలు,దొడ్డే రాములు,ముశ్రీపా నర్సింలు,వడ్ల కృష్ణ, చిట్యాల బసప్ప, నాగరాజు,కొమ్ము మల్లేష్, కోశాధికారిగా దొడ్డే కేశవ్, సంయుక్త కార్యదర్శిగా పకిరయ్య,లక్ష్మయ్య, మొగులయ్య,రాములు దస్తయ్య, కన్వీనర్ గా గుముడాల చెన్నయ్య,పసుల శ్రీనివాస్, సలహాదారుగా ఆశన్న, వెంకటయ్య, బోరు కృష్ణయ్య, కుందేటి కిష్టయ్య, మల్కయ్య, దస్తయ్య, దశరథ్, రాములు, చంద్రయ్య, మహిళా అధ్యక్షురాలుగా వేపూరి అమృతమ్మను ఎన్నుకున్నారు. బోర్ కృష్ణయ్య మాట్లాడుతూ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతూ పేదలకు న్యాయం జరిగే విధంగా పని చేయాలని అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని అన్నారు.

## ఘనంగా సీపీఎం దామరగిద్ద మండల మహాసభలు




**దామరగిద్ద మేజర్ న్యూస్:** ఆర్థికదోపిడి, సామాజిక దౌర్జన్యాలను సమర శీలంగా ఎదురుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్,రాష్ట్ర నేత భూపాల్ అన్నారు శుక్రవారం క్యాతన్‌పల్లిలో గ్రామములో జరుగుతున్న మహాసభకు సీపీఎం రాష్ట్ర నాయకులు ఆర్ వెంకట్రాములు సిపిఎం జిల్లా కార్యదర్శ జీ వెంకట్రామిరెడ్డి ఇట్టి మహాసభలకు అంజిలయ్య గౌడ్ అధ్యక్షత వహించగా సీపీఎం జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు గోపాల్, బాల్ రాం, పాల్గొన్నరు.

## ఎమ్మెల్యే జిఎంఆర్ కృషితో నియోజకవర్గంలో ఇన్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్

### - కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్.జే బోయెజ్



**కొత్తకోట మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని సీసీ కుంట మండలంలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు కృషిచేసిన దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డికి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్.జే బోయెజ్ ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్.జే బోయెజ్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో విద్యా ప్రమాణాలు అందించేందుకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణంలో భాగంగా దసరాకు ఒక రోజు ముందు భూమి పూజ చేసుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 28 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెట్ స్కూళ్ల నిర్మాణానికి చుట్టిందని.. అందులో దేవరకద్ర నియోజకవర్గానికి ఎమ్మెల్యే జిఎంఆర్ కృషి పట్టుదలతో పట్టుబట్టి మరీ ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను తీసుకువచ్చారన్నారు. ముఖ్యంగా దేవరకద్ర నియోజకవర్గంలో పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని డిగ్రీ కాలేజ్ ఏర్పాటుతో విద్యా వ్యాప్తికి కృషి చేస్తున్నారన్నారు. అంతేకాకుండా జాతీయ రహదారిలో అత్యవసర సేవల కోసం మూసాపేటలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు ఎమ్మెల్యే జిఎంఆర్ కుర్చీ పట్టుదలకు నిదర్శమని అన్నారు. అతి తక్కువ సమయంలో దేవరకద్ర నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన శాసనసభ్యులుగా ఎమ్మెల్యే జిఎంఆర్ ను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలతో కృతజ్ఞతలు తెలియజేశారు.

## పిఆర్టియుటిఎస్ రాష్ట్రశాఖలో అసోసియేట్‌గా గాయత్రి రమేష్



**మక్తల్ మేజర్‌న్యూస్:** పిఆర్టియు-టిఎస్ రాష్ట్రశాఖ సూచన మేరకు నారాయణపేట జిల్లా నుండి రాష్ట్ర కార్యవర్గ ఎంపికలో నారాయణపేట జిల్లా శాఖ సవరణ చేసినట్టు పిఆర్టియు-టిఎస్ జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర అసోసియేట్ గా మక్తల్ కు చెందిన రమేష్ గాయత్రి పిఎస్ హెచ్ఎం-కర్ని నియమించబడ్డారని, రాష్ట్ర అసోసియేట్‌గా ఎన్నికైన ఉపాధ్యాయుడికీ పిఆర్టియు-టిఎస్ నారాయణపేట జిల్లా శాఖ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ చౌడేశ్వరి దేవాలయంలో ఘనంగా సద్దుల బతుకమ్మ ఉత్సవాలు



**మద్దూరు మేజర్‌న్యూస్:** పట్టణ కేంద్రంలోశుక్రవారము శ్రీ చౌడేశ్వరి దేవాలయంలో దసరా పండుగ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాతకు పూజలు నిర్వహించి సద్దుల బతుకమ్మను ఆడపడుచులు ఊరేగింపు చేశారు బతుకమ్మ పాటలతో ఆటలు ఆడుతూ చెరువులలో వదిలేశారు. ఈ కార్యక్రమంలో చౌడేశ్వరి భక్తులు అధ్యక్షులు విఠల్, రాతేష్ , మహదేవ్, బాలరాజ్,కృష్ణ, సిద్దు, బిచ్చయ్య, శేఖర్, రమేష్, బాలు, ప్రవీణ్, మైపాల్, భరత్, శీను, సతీష్, నరేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఈఐఆర్ పరిజ్ఞానంతో పోయిన సెల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అప్పగింత




**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండల కేంద్రానికి చెందిన కొమ్ము వెంకటస్వామి పోగొట్టుకున్న ఫోను సిఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి బాధితులకు అప్పగించినట్లుఎస్సై హరిప్రసాద్ తెలిపారు గ్రామానికి చెందిన వెంకటస్వామి ఆగస్టు నెలలో పోగొట్టుకోవడంతో వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు అదే విధంగా మండల పరిధిలోని ఏదుట్ల గ్రామానికి చెందిన రంగినేని రవీందర్రావు పోగొట్టుకున్న ఫోనును సీఈఐఆర్ పరిజ్ఞానంతో గుర్తించి బాధితునీ కి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు ఏదుట్లగ్రామానికి చెందిన రవీందర్రావు జూలైలో తన సెల్‌ఫోను పోగొట్టుకోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని సిఈఐఆర్ పరిజ్ఞానంతో గుర్తించి అప్పగించినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు.

## ఘనంగా ముగిసిన బతుకమ్మ సంబరాలు



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలోని రాంనగర్ దశమి కట్ట దగ్గర శుక్రవారం బతుకమ్మ ఉత్సవాల ముగింపు కార్యక్రమం లో భాగంగా పెద్ద ఎత్తున మహిళలు రంగురంగుల పూల తో బతుకమ్మలను ఊరేగింపు చేస్తూ దశమికట్ట దగ్గర సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. సద్దుల బతుకమ్మ ఉత్సవాలను బిజెపి జిల్లా నాయకులు మేర్వ రాజు, బిజెపి పట్టణ అధ్యక్షుడు క్యామ భాస్కర్ ల నాయకత్వాన ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ ఉత్సవాలలో మహిళలు, యువతులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాకేశ్ శెట్టి, అనిల్, శ్రీనివాస్ యాదవ్, తోకలి శ్రీనివాసులు, పాల్గొన్నారు.

## చిరస్మరణీయులు మల్లెపాగ తిరుపతయ్య - వర్ధంతి సందర్భంగా పండ్ల పంపిణీ



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన దివంగత బీజేపీ నాయకులు మల్లెపాగ తిరుపతయ్య చిరస్మరణీయులని రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన పలువురు నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన వర్ధంతిని పురస్కరించుకుని రాజాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. అంతకుముందు మండల కేంద్రం శివారులో గల వ్యవసాయ క్షేత్రంలో ఆయన సమాధికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మల్లెపాగ తిరుపతయ్య వర్ధంతి కార్యక్రమంలో రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు యువకులు ఉన్నారు.

## మహిషాసురవర్ధిని దేవి అవతారంలో దర్శనం



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని శుక్రవారం నాడు శ్రీ దుర్గా మాత అమ్మవారు మహిషాసుర మర్ధిని దేవి అవతారంలో ప్రజలకు భక్తులకు దర్శనమిచ్చారు ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ ఎస్సీ కాలనీలో అదేవిధంగా పోచమ్మ గుడి దగ్గర ఏర్పాటు చేసుకున్నటువంటి దుర్గామాత అమ్మవారు మహిషాసుర మర్ధిని దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు ప్రజలకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారి ప్రాగణంలో భక్తులు హెూమం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో తులాభార కార్యక్రమం మరికల్ ఆర్యవైశ్య సంఘం



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలోని రాయచూరు రోడ్డుకు గల వాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో మరికల్ ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో మొట్ట మొదటి సారిగా తులాభారం కార్యక్రమ%శీ% నిర్వహించారు. అందులో 5 రకాల సామగ్రి చొప్పున కుంకుమపసుపు, బెల్లం, నాణ్యాలు, వెండి, బంగారం తులాభారంలో వేసి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ, ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు మాదారం దత్తు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పూరి రాజు, పూరి గణేష్, పాలుట్ల శ్రీనివాసులు, తీలేరు గోవర్ధన్, పులి రమేష్, ఇల్లూరి రమేష్, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తీరొక్క పూలతో బతుకమ్మ సంబరాలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కున్సి గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం పోలమ్మ , మారెమ్మ అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. అనంతరం మహిళలకు, కబడ్డీ పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు, అందజేశారు. ఊరేగింపుగా బతుకమ్మలను తీసుకు వెళ్లి స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్ గౌడ్, నల్లె నర్సప్ప, శరణ గౌడ్, పల్లె సురేష్, రామచంద్ర మాస్టర్, నల్లే శివరాజ్, పూజారి శరణప్ప,బాల్రాజ్, మహాదేవ్, జనార్ధన్ గౌడ, ఆంజనేయులు గౌడ్, భీమ్, సుదర్శన్, ప్రభు, నర్సప్ప, పరమేష్, నారాయణ , సాయిబన్న, చంద్రశేఖర్, మహిళలు, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకుడు ఖాదర్ మరణం తీరనిలోటు



**పాలమూరు మేజర్ న్యూస్ :** సిపిఎం మహబూబ్నగర్ పట్టణ కమిటీ మాజీ సభ్యులు, సిఐటియు ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి ఖాదర్ గురువారం గుండెపోటుతో ఆకస్మికంగా మరణించడం కార్మికులకు కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ కురుమూర్తి సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ అన్నారు. దివిటీ పల్లి డబల్ బెడ్ రూమ్‌లో గుండెపోటుతో మరణించిన ఖాదర్ పార్థివ దేహం పై పుష్పగుచ్చాలు ఉంచి, ఘనంగా నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసి ఖాదర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం పార్థివ దేహానికి అమిస్తాపూర్ లోని మైనార్టీ స్మశాన వాటికలో అంతేక్రియలు నిర్వహించారు .ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ ప్రకృతి పరంగా ప్రతి జీవి పుట్టడం మరణించడం సహజమని, జీవించినన్ని రోజులు సమాజ మార్పు కోసం ,కార్మికులు కష్టజీవులు, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మహమ్మద్ ఖాదర్ పనిచేశారని గుర్తు చేశారు. అంత్యక్రియలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్ ,రాజ్కుమార్, టౌన్ కార్యదర్శి బి చంద్రకాంత్ మహమ్మద్ ఖాదర్, ఖమరాలి ,గడ్డమీది గోపాల్ ,చిన్న నరసింహులు, యాదయ్య ,నవాబ్ ఖాన్ ,భాను ప్రసాద్, చంద్రయ్య, జనార్ధన్ బాలస్వామి, కొత్త గొల్ల రామాంజనేయులు, టిఆర్ఎస్ నాయకులు మురళీధర్ గౌడ్, హాజీ భాయ్, బాలరాజు, తిరుపతయ్య పాల్గొన్నారు.

## వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి గ్రామంలో దుర్గామాత కమిటీ సభ్యులు రామ్ రెడ్డి పల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో దుర్గా మాత నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు శుక్రవారం 9వ రోజు అమ్మవారు మహిషాసుని వర్ధిని దేవి అవతారంలో భక్తు లు దర్శనం చేసుకుంటున్నారు. భక్తులు పూజా ఈ కార్యక్రమంలో మామిడాల సుభాష్ రెడ్డి మామిడాల కావ్య మామిడాల జగన్మోహన్ రెడ్డి మామిడాల శశికళ దంపతులు పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారుఈ సందర్భంగా మహిళలు బతుకమ్మ సంబరాలు భక్తి శ్రద్ధలతో సామూహికంగా కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నైవేద్యాలను అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చు కున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీకాంత్ శర్మ నిర్వాహకులు గ్రామ పెద్దలు దుర్గామాత కమిటీ సభ్యులు రామ్ రెడ్డి పల్లి లోపాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన క్రైస్తవ బాలికల క్యాంపు



**ఐజ మేజర్ న్యూస్ :** గద్వాల్ జిల్లా ఐజ పట్టణ పరిధిలోనీ బ్రైట్ స్టార్ హై స్కూల్ నందు గత మూడు రోజులుగా ఏంబి బాలికల క్యాంపు 2024 ప్రోగ్రాం ను అట్టహాసంగా నిర్వహించారు. ఈ క్యాంపుకు సుమారు 500 మంది 13 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల వయసు బాలికలు గద్వాల్ జిల్లా మొత్తం 40 ఎంబి చర్చిల నుండి మరియు వ్యక్తిగతంగా కొంతమంది హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు హెబ్సిబా శామ్యూల్ మాట్లాడుతూ బైబుల్ లోని పలు సందర్భాల్లో వివరిస్తూ మొదటి స్త్రీ హవ్వా లోతు భార్య ఎస్తేరు ఎలిజా అనువారు అందమైన వారే వారు లోకంలోని చెడు కోరికల వల్ల ఎంతో నష్టపోయి తర్వాత వాస్తవ పరిస్థితిని గ్రహించి పశ్చాతాపపడి మార్పు చెంది తిరిగి అందమైన మనసు పొందారు అని అన్నారు. కృష్ణ లైట్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొదట నెగిటివ్ మనసుతో ఆలోచిస్తారు అసూయ స్వార్థం నిర్లక్ష్యం సోమరితనం పెద్దలపట్ల అగౌరవం లాంటి ప్రతికూల మనసుతో ఉంటారు ఇలాంటివన్నీ మనిషికి హానికరమని వీటి జోలికి పోకుండా వీటిని అనుసరించ కుండగా వీటికి వ్యతిరేకంగా బతుకుతూ ప్రతి ఒక్కరికి విధేయులై ఉండాలని అన్నారు. దేబోరా దేవి గద్వాల మాట్లాడుతూ అమ్మాయి తెలిసి తెలియక చేసిన తప్పులను మారు మనసుతో గ్రహించి దేవుని అడిగిన పరిశుద్ధమైన ప్రభువు క్షమించి మిమ్మల్ని దగ్గరికి తీసుకుంటాడని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు జేపీ ఎస్తేర్ మాట్లాడుతూ దసరా సెలవులలో సెలవులను చాలామంది పిల్లలు దుర్వినియోగం చేసుకుంటారని వారికి బుద్ధి నేర్పే విధంగా మూడు రోజుల కార్యక్రమం నిర్వహించిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు తరఫున కృతజ్ఞతలు అని తెలిపారు. వక్తలు చెప్పిన మాటలను ప్రతి ఒక్కరు గ్రహించి అందుకు అనుకూలంగా ఉండాలని జీవించాలని అన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఈఓ మేరమ్మ , కౌన్సిలర్ రాణమ్మ, ఎంబి చర్చిల పాస్టర్లు, పాస్టర్ అమ్మలు, మహిళా ఉద్యోగులు, యువ ప్రసంగికులు జషింత విజయ ప్రకాష్ హైదరాబాద్ లతోపాటు తదితరులు ఉన్నారు.

## ఆయుధ పూజ



**కృష్ణ మేజర్ న్యూస్ :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీసులు ఉపయోగించే ఆయుధాలు, వాహనాలకు ఆయుధ పూజలు నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకుంటారని చెడును పారద్రోలెందుకు పోలీస్ విభాగం నిరంతరం కృషి చేస్తుందని ఎస్ఐ నవీద్ తెలిపారు. అనంతరం ఎస్సై మండల ప్రజలకు విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నవీద్ , ఏఎస్ఐ సురేందర్ ,కథలప్ప, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, శ్రీనివాస్ రెడ్డి,రామ్ తేజ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈదమ్మ ఆలయంలో స్థానిక మాజీ మాజీ ఎంపీపీ సుదర్శన్, సర్పంచ్ రాధిక వెంక రెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రం లో అన్ని పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలని మాజీ ఎంపీపీ సుదర్శన్ ప్రజలందరూ అన్ని పండుగలను సోదర భావంతో కుల మతాలకు అతీతంగా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మాజీ ఎంపీపీ సుదర్శన్ తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని ఈదమ్మ ఆలయంలో స్థానిక సర్పంచ్ రాధిక వెంక రెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో దుర్గ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి హైమావతి బాల్ రెడ్డి, నాయకులు కర్ణాకర్ రెడ్డి ,జగన్ గౌడ్ ,రవీందర్, గోపాల్, దానయ్య, ఈవిధ గ్రామాల చెందిన మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి రాజాపూర్ లో ఘనంగా కుంకుమార్చన



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** దుర్గాదేవి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని.. అమ్మవారిని భక్తితో కొలుస్తే ఆయురారోగ్యాలు.. సుఖసంతోషాలు కలుగుతాయని మండల కేంద్రానికి చెందిన పలువురు నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం రాజపూర్ శ్రీ శివ సీతారామ ఆంజనేయ స్వామి సన్నిధిలో ప్రతిష్టించిన దుర్గాదేవి వద్ద కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కుంకుమార్చన కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన నాయకులు మండల కేంద్రానికి చెందిన పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భాదిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే మేఘ రెడ్డి



**రేవల్లి మేజర్ న్యూస్ :** నాగపూర్ గ్రామానికి చెందిన మరికంటి మల్లేష్ అనే వ్యక్తి అనారోగ్య కారణాల వల్ల హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు, ఇప్పటికే వైద్యానికి చాలా డబ్బులు ఖర్చు కావడం తో కుటుంబ సభ్యులు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులకు తెలుపగ వారు ఎమ్మెల్యే తుడి మేఘ రెడ్డి కి విషయం తెలిపారు, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మేఘ రెడ్డి తక్షణమే 3,00,000 రూపాయలు ఎల్ ఓ సి వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరు చేయించారు. ఎల్ ఓ సి పత్రాన్ని శుక్రవారం బాధితుని అన్నా తిరుపతయ్య కు స్థానిక నాయకుల సమక్షంలో అందజేశారు. ఉమ్మడి మండల ఇంచార్జి సత్యశిలా రెడ్డి, మండల అధ్యక్షుడు పర్వాతలు, లోడే శ్రీశైలం, వేణు యాదవ్, నాగరాజు పాల్గొన్నారు.

## నేడు కొండారెడ్డిపల్లికి సీఎం రాక



**వంగూరు మేజర్ న్యూస్ :** దసరా పండుగ సందర్భంగా సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లి కి సీఎం రేవంత్ రెడ్డి నేడు విచ్చేస్తున్నారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు. ప్రతి సంవత్సరం దసరా పండుగకు వస్తున్న మాదిరిగానే ఈసారి సీఎం హోదాలో మొట్టమొదటిసారిగా కొండారెడ్డిపల్లి గ్రామానికి విచ్చేస్తున్నారు. దసరా పండుగ వేడుకలలో పాల్గొనడంతో పాటు పలు అభివృద్ధి పనులను ప్రారంభించడం జరుగుతుంది. గ్రామంలో నూతనంగా నిర్మించిన బీసీ కమ్యూనిటీ హాల్ గ్రంథాలయ భవనము గ్రామ పంచాయతీ భవనం పశువుల దవాఖాన భవనము లతోపాటు సోలార్ విద్యుత్ ను సీఎం రేవంత్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించడం జరుగుతుంది. సీఎం రాక సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత శాఖల అధికారుల కు ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేయడం జరిగింది. దీంతోపాటు సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతల విషయంలో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పోలీస్ సిబ్బందికి పలు సూచనలు ఇవ్వడం జరిగింది.

## దామరగిద్దలో ఆర్ఎస్ఎస్ కవాతు



**దామరగిద్ధ మేజర్ న్యూస్ :** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నేటికీ 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మండల కేంద్రంలో స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున మండల కేంద్రంలో పుర విధుల గుండ కవాతు నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ పెద్దలు సత్య నారాయణరెడ్డి విజయ్ రెడ్డి ఆయా గ్రామాల రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సేవకులు భారీ పాల్గొన్నారు.

## గ్రామంలో పలు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం



**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని కంబలాపురం గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ వాసులు శుక్రవారం రోజు మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి ని కలిసి వారి గ్రామంలో పలు సమస్యల గురించి మేఘారెడ్డి కి తెలపడం జరిగింది. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి అతి త్వరలో మీ గ్రామంలో పర్యటించి అట్టి సమస్యలను తెలుసుకొని వాటిని మరియు ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి ప్రధాన సమస్యలను త్వరగా పరిష్కరిస్తాను, అని ఎమ్మెల్యే వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, కంబాలపురం గ్రామ కాంగ్రెస్ కన్వీనర్ డి మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, శేరుపల్లె మేకల వెంకటయ్య, మరియు బోయ కృష్ణయ్య, నాయకులు బలరాం నాయక్, జనపల్లి రాజు, నగేష్, తోట కురుమయ్య, వెంకటరెడ్డి, తెలుగు రాజు, మౌలాలి, మేకల రాజకుమార్, క్రషర్ భాస్కర్, ఎస్సీ వెంకటయ్య, ఎస్సి ఉషాను, దయాకర్, దాసు,రాముడు,చిన్న వడ్డే శీను, వడ్డె వెంకటస్వామి, వడ్డే రాముడు, వడ్డే వెంకటయ్య, వడ్డే బాలకృష్ణ మరియు కంబాలపురం గ్రామ ఎస్సీ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**మిడ్జిల్ మేజర్ న్యూస్:** మిడ్జిల్ మండల కేంద్రం లో అనుమతులు లేకుండా కొత్తపల్లి గ్రామ శివారులోని దుందుభి వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో శుక్రవారం తెల్లవారుజామున ఇసుక ట్రాక్టర్ను పట్టుకొని కేసు నమోదు చేసినట్టు ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు. ప్రభుత్వ నుండి ప్రభుత్వం నుండి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని చెప్పారు. ఇసుక ట్రాక్టర్ యజమాని పై కేసు నమోదు చేసినట్లు అని తెలిపారు.

## మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** మండలం ఫర్దిపూర్ గ్రామంలోని రిజర్వాయర్ లో తెలంగాణ ప్రభుత్వం మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా చేప పిల్లల పంపిణీ, చెరువులోకి చేప పిల్లలను వదిలే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సంబంధిత అధికారులు, స్థానిక నాయకులతో కలిసి చేప పిల్లలను వదిలిన దేవరకద్ర ఎమ్మెల్యే . జి. మధుసూదన్ రెడ్డి, ఈ కార్యక్రమంలో భాగంగా మొదట గ్రామంలో నెలకొల్పిన దుర్గ మాత అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని చెరువులలో ఉచితంగా చేపలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దానికోసం 42 లక్షల చేప పిల్లలను మత్స్య శాఖ ఆధ్వర్యంలో సిద్ధంగా ఉంచామని, నేడు పర్దిపూర్ రిజర్వాయర్ లో 60 వేల చేప పిల్లలను వదిలామని, త్వరలో కోయిల్ సాగర్ లో చేప పిల్లలను వదిలే కార్యక్రమాన్ని చేపడతామని పేర్కొన్నారు, భారీ వర్షాల కారణంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం లేట్ అయిందని, లేట్ అయిన కూడా చేపలు పెరిగి మత్స్యకారులకు ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు, మీ అందరి ఆశీస్సులతో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, మీరందరూ ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలని మత్స్యకారులను కోరారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నబిన్నం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చక్కగా దిద్దుకుంటూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు, ఫర్దిపూర్ గ్రామంలో కొన్నేళ్లు పెండింగ్ లో ఉన్న సిసి రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేశామని తెలిపారు, అదేవిధంగా ముదిరాజ్ సోదరుల విజ్ఞప్తి మేరకు ముదిరాజ్ కమ్యూనిటీ భవన కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే నిధుల నుండి రూ 2 లక్షల రూపాయలను తక్షణం మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మత్స్యశాఖ ఏడి రాధా రోహిణి అప్పంపల్లి ముచ్చింతల విండో అధ్యక్షులు సురేందర్ రెడ్డి ఉమా మహేశ్వర్ రెడ్డి ఫిషర్ మెన్ దేవరకద్ర నియోజకవర్గం ఇన్చార్జి తెలుగు వెంకటేష్ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి. గోవర్ధన్ రెడ్డి .కథలప్ప. శివకుమార్. బురనప్ప సంఘం అధ్యక్షులు కేశవులు భాస్కర్ మండల నాయకులు వట్టెం శివకుమార్ దేవరకద్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమూద్ ఆంజనేయులు తది తరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్

### - పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎంపీ మల్లు రవి



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 28 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేట్ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయనున్న సందర్భంగా అచ్చంపేట ఉప్పునుంతల మండలం రాయచైడ్ గ్రామంలో 20 ఎకరాల స్థలంలో అన్ని వసతులతో నాలుగవ తరగతి నుండి 12వ తరగతి వరకు నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి శుక్రవారం నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి మరియు డీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ ఓం వంశీకృష్ణ భూమి పూజ చేశారు.అచ్చంపేట నియోజకవర్గంలో విద్యాసంస్థల ఏర్పాటు ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అచ్చంపేట నియోజకవర్గం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అచ్చంపేట ప్రాంతంలో విద్య ఉపాధి అవకాశాలు ఇరిగేషన్ ఇండస్ట్రీస్ లకే నా మొదటి ప్రాధాన్యత గా మహేంద్ర నాథ్ ను ఆదర్శంగా తీసుకొని నల్లమల్ల ప్రాంతాన్ని అచ్చంపేట ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ, మైనారిటీ గురుకులాలను ఒకేచోట నిర్మించి మినీ ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేయాలని, అప్పుడు గురుకులాల నిర్వహణ, పర్యవేక్షణ, అజమాయిషీ మరింత సమర్థంగా నిర్వహించే వీలుంటుందని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ ప్రొసీడింగ్‌లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మంతన్ గోడ్, సామాన్ పల్లి గ్రామంలో మహా లక్మి పథకం గ్యాస్ సిలిండర్ ప్రొసిడింగ్ లను స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఒక్క మంతన్ గోడ్ గ్రామానికి సుమారు 5 కోట్ల రైతు రుణ మాఫీ అయిందని అన్నారు.నియోజకవర్గ అబివృద్ధి లో భాగంగా 500 రూ ల కె సిలిండర్ పథకంలో 474 మందికి ప్రొసీడింగ్ లు వచ్చాయి అని అన్నారు.అదేవిదంగా ఇల్లు లేని ప్రతి పేదోడికి రానున్న రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు కూడా ఇస్తామని ఈ ప్రభుత్వం పేద ప్రజల కోసం పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**ఐజ మేజర్‌న్యూస్:** అలంపూర్ నియోజకవర్గం అలంపూర్ చౌరస్తాలో శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు అల్లంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు ఐజ తాసిల్దార్ చేతుల మీదుగా ఐజ మండలం రాజోలి మండలం 1కోటి 36 లక్షల 15 వేల 776 రూపాయల కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను ప్రజల శ్రేయస్ కోసమే పనిచేస్తానని, ప్రజాఅభివృద్ధి కోసమే నా అడుగు అని, అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధియే తన లక్ష్యం అని అయన అన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల రెవెన్యూ అధికారులతో పాటు ఐజ మండల బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి వావిలాల రంగారెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సంకపురం రాముడు, టీటీ దొడ్డి మాజీ సర్పంచ్ శివకుమార్ మహేశ్వరి, మాజీ ఎంపీటీసీ నిర్మల ఉమేష్ గౌడ్, అయిజ బిఆర్ఎస్ నాయకులు నేస వెంకటేష్, రఘు రెడ్డి, శ్రీనివాస్, అలంపూర్ నియోజకవర్గ సోషల్ మీడియా పరుశరామ్, అయిజ బిఆర్ఎస్ సోషల్ మీడియా మాల వీరేష్, బిఆర్ఎస్ నాయకులు శివ పటిల్, మర్యాగౌడ్, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.




